بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ    نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ    وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

**Summary of Friday Sermon Hazrat Khalifatul Masih V 19.07.2024 (Telugu)**

# బనూ ముస్తలఖ్ యుద్ధ పరిస్థితులు, సంఘటనల ప్రస్తావన

## జల్సా సాలానా ఇంగ్లాండ్ సభలో పాల్గొంటున్న వారి కొరకు దుఆల పిలుపు

హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 19.07.2024 తేదీన – మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్, టిల్‌ఫోర్డ్, లండన్, ఇంగ్లాండ్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము

أَشْهَدُ أَنْ لَا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهُ لَا شَرِيْكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُوْلُهُ أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ۔ بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ۔ اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ۔ الرَّحْمٰنِ الرَّحِيْمِ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ۔ إِيَّاكَ نَعْبُدُ وَإِيَّاكَ نَسْتَعِيْنُ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ۔ صِرَاطَ الَّذِيْنَ أَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ۔

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లు ఉపదేశించారు.

గత ఖుత్బాలో బనూ ముస్తలక్ యుద్ధ ప్రస్తావన జరుగుతుండెను. దీని మరి కొన్ని వివరాలు హదీసులు, చరిత్రలో ఇట్లు గలవు. దీని వివరాలు బుఖారి (హదీస్ పుస్తకం) లో ఇట్లు వ్రాయబడినవి. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం బనూ ముస్తలక్‌పై దాడి చేసినప్పుడు వారు ఇందుకు సిద్ధంగా లేకుండిరి.

ఈ సంఘటన గురించి హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ గారు (రజి) ఇట్లు వ్రాశారు. ఈ యుద్ధం గురించి సహీ బుఖారిలో ఒక కథనం ఇట్లు గలదు. బనూ ముస్తలక్ యుద్ధంకు సిద్ధంగా లేకుండా తమ పశువులకు నీరు త్రాగిస్తున్నప్పుడు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం వారిపై దాడి చేసిరి. గమనించినచో ఈ కథనం చరిత్రకారుల కథనంకు భిన్నంగా లేదు. ఎందుకనగా ఈ రెండు కథనాలు రెండు వేర్వేరు సమయాలకు సంబంధించినవి. వాస్తవం ఏమనగా ఇస్లామీ సైన్యం బనూ ముస్తలక్ సమీపానికి చేరుకున్నప్పుడు ముస్లింలు అతి దగ్గరకు చేరుకున్నారని వారికి తెలియలేదు. ఇస్లామీ సైన్యం వస్తున్న విషయం వారికి అప్పటికే తెలిసినది. వారు ప్రశాంతంగా చెల్లా చెదురుగా ఉండిరి. ఇదే పిరిస్థితి గురించి బుఖారిలో ప్రస్తావించబడెను. కాని ఇస్లామీ సైన్యం చేరుకున్న సమాచారం వారికి అందినప్పుడు వారు తమ గత పక్కా సన్నాహాల ప్రకారం వెంటనే వరుసలలో నిలబడి యుద్ధం కొరకు సిద్ధమైరి. ఇదే పరిస్థితిని చరిత్రకారులు ప్రస్తావించారు.

ఈ యుద్ధంలో ఒక్క అనుచరులు మాత్రమే అమరులైరి. అది కూడ పొరపాటున. వారిని అవిశ్వాసునిగా భావించి ఒక ముస్లిం వారిని షహీద్ చేసెను.

విశ్వాసుల తల్లి హజ్రత్ జువైరియా (రజి) ఇట్లు తెలిపిరి. ఈ యుద్ధం రోజున నా తండ్రి ఇట్లు చెప్తుండగా నేను విన్నాను. 'చాలా పెద్ద సైన్యం వచ్చినది. దీనిని ఎదుర్కొనే శక్తి మాకు లేదు.' వారు (రజి) ఇట్లు తెలిపిరి. నేను స్వయంగా చెప్పలేనంత అధిక ప్రజలను, ఆయుధాలను, అశ్వములను చూశాను. కాని నేను ఇస్లాంను స్వీకరించిన తర్వాత మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నన్ను

వివాహమాడి మేము తిరిగి వచ్చినప్పుడు ముస్లింలు నాకు అంతకుముందు వలె ఎక్కువగా కనిపించలేదు. ఇది అన్యారాధకుల మనసులపై అల్లాహ్ తఆలా కలిగిస్తున్న భయమని అప్పుడు నాకు అవగతమైంది.

లభించిన శత్రువుల సామాగ్రిలో రెండు వేల ఒంటెలు, ఐదు వేల మేకలు మరియు రెండు వందల కుటుంబాలు ఉండెను. కొందరు చరిత్రకారులు ఖైదీల సంఖ్య ఏడు వందల కంటే ఎక్కువ కూడ ఉండెనని ప్రస్తావించారు. ఈ ఖైదీలకు పర్యవేక్షకునిగా హజ్రత్ బురైదహ్ (రజి)ను దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నియమించారు.

శత్రువుల మొత్తం సామాగ్రిలోని ఐదవ భాగంను మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వేరు చేసిరి. అల్లాహ్ తఆలా ఆదేశం మేరకు శత్రువుల సామాగ్రిలోని ఐదవ భాగం అల్లాహ్, అతని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం, ప్రవక్త సమీప బంధువులు మరియు ఇస్లామీ సంయుక్త అవసరాల కొరకు కేటాయిస్తారు. దీనినే ఖుమ్స్ అంటారు.

ఈ తెగస్తులు బంధించబడిరి. వారిలో తెగ నాయకుడు హారిస్ బిన్ అబీ జిరార్ కుమార్తె బర్రహ్ కూడ ఉండెను. ఆమె పేరును మార్చి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం జువైరియా అని పెట్టిరి. ఖైదీలను పంచుతున్నప్పుడు జువైరియా ఒక అన్సారీ అనుచరుడు సాబిత్ బిన్ ఖైస్ (రజి)కు అప్పగించ బడెను. సాబిత్ బిన్ ఖైస్ (రజి)తో మకాతిబత్ పద్ధతిలో బర్రహ్ ఒప్పందం కుదుర్చుకొనెను. (మకాతిబత్ అనగా ఒక స్త్రీ లేదా పురుష బానిస తమ యజమానితో ఒక ఒప్పందం కుదుర్చుకుంటాడు. పరిహార రూపంలో తాను తమ యజమానికి కొంత నగదు ఇక్కడ తొమ్మిది ఓఖ్యా బంగారం అనగా 360 దిర్హమ్‌లు పరిహారంగా ఒప్పుకొనెను. అది చెల్లించినచో అతడు స్వతంత్రత పొందుతాడు.) ఈ ఒప్పందం తర్వాత ఆమె మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వచ్చి పరిస్థితులన్నిటిని వివరించి తాను బనూ ముస్తలక్ నాయకుని కుమార్తెనని తెలిపి పరిహారం చెల్లించుటకు వారి స.అ.స.తో సహాయం కోరెను. ఆమె కథతో దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రభావితులైరి. ఆమె ఒక ప్రఖ్యాత తెగ నాయకుని కుమార్తె అయినందున ఆమె వలన ప్రచారంలో సౌలభ్యత కలుగునని ఆమెను వివాహమాడటానికి వారు స.అ.స. తమ కోరికను వ్యక్తపరచిరి. బర్రహ్ రాజీ పడడంతో పరిహారం చెల్లించి ఆమెతో వారు స.అ.స. వివాహం చేసుకొనిరి.

ఈ విషయంను చూసిన అనుచరులు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అత్తగారి బంధువులను తమ వద్ద ఖైదీలుగా ఉంచుకొనుటకు ఇష్టపడక ఒక వంద కుటుంబాలను పరిహారం తీసుకోకుండానే తక్షణమే వదిలి పెట్టిరి. అందుకే జువైరియా తమ జాతి కొరకు చాలా శుభసూచికగా రుజువయ్యేనని హజ్రత్ ఆయిషా (రజి) చెప్తుండేవారు.

దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఈ యుద్ధం నుండి విజయవంతంగా, సఫలీకృతులై తిరిగి వచ్చిరి. మొత్తం 28 రోజులు వారు స.అ.స. మదీనా నుండి బయట గడిపిరి.

ఈ యుద్ధం నుండి తిరిగి వస్తున్నప్పుడు దాంబికుల నాయకుడు అబ్దుల్లాహ్ బిన్ ఉబై బిన్ సలూల్ దాంబికత్వం పూర్తిగా బయటపడెను. ఒక సంఘటన సందర్భంగా అబ్దుల్లాహ్ బిన్ ఉబై ఖురైష్ మరియు మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు వ్యతిరేకంగా తమ తెగ ప్రజలను రెచ్చగొట్టుటకు

ప్రయత్నించెను. తుదకు ఇట్లనెను. మదీనా చేరుకున్న తర్వాత అందరికంటే గౌరవనీయుడు అందరి కంటే హీనున్ని నగరం నుండి బహిష్కరించును. జైద్ బిన్ అర్ఖమ్ (రజి) ఈ సందర్భంగా ప్రకోపంను ప్రదర్శించి అబ్దుల్లాహ్ బిన్ ఉబైను నిలువరిస్తు ఇట్లనెను. నువ్వే నీ జాతిలో అత్యంత హీనుడవు. అనంతరం వారు (రజి) మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు చేరుకొని విషయం మొత్తంను వివరించెను. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం జైద్ మాటను ఇష్ట పడలేదు. వారిట్లనిరి. ఓ బాలుడా! బహుశా నీకు అబ్దుల్లాహ్ బిన్ ఉబై మీద కోపం ఉంది కావచ్చును. అనంతరం అబ్దుల్లాహ్ బిన్ ఉబై స్వయంగా లేదా ఎవరో ఒకరు చెప్పినందున దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వచ్చి దేవుని ప్రమాణం చేసి జైద్ చెప్పినదంతా తప్పు అని చెప్పినట్లు కథనాలలో ప్రస్తావించబడెను.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. అబ్దుల్లాహ్ బిన్ ఉబై ఏదో మాట తప్పక అన్నాడని మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం భావించిరి. అనంతరం బయలు దేరాలని దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశించిరి. అన్సార్‌లోని కొందరు నాయకులు అడిగినప్పుడు వారు స.అ.స. ఇట్లనిరి. మీ సహచరుడు ఏమాన్నడో మీకు తెలియదా అనగా మదీనా చేరుకున్న తర్వాత అత్యంత గౌరవనీయుడు అత్యంత హీనున్ని నగరం నుండి బహిష్కరించును. బదులుగా ఈ వినమ్రులైన అన్సార్ ఇట్లు వేడుకొనిరి. ఓ దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం! మీరే అత్యంత గౌరవనీయులు. మర్యాదలన్నియు అల్లాహ్ అతని ప్రవక్తకే అంకితం. మీరు కోరినచో అబ్దుల్లాహ్ బిన్ ఉబైను నగరం నుండి బహిష్కరించండి. లేదా మీరు కోరినచో అతనితో మృదువుగా వ్యవహరించండి.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. అబ్దుల్లాహ్ బిన్ ఉబై చెప్పిన మాటల గురించి హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ గారు (రజి) వివరించిన విషయాలను తర్వాత ప్రస్తావింతును. ఇన్ షా అల్లాహ్.

అనంతరం హుజూరె అన్వర్ ఇట్లనిరి. వచ్చే శుక్రవారం ఇంగ్లాండ్ జల్స సాలానా (వార్షిక సభ) ప్రారంభగును. దీని కొరకు కూడ దుఆ చేయండి. అల్లాహ్ తఆలా అన్ని విధాలా దీనిని వజయవంతం చేయుగాక! సేవకులందరు గొప్ప వినమ్రతను ప్రదర్శిస్తు త్యాగస్ఫూర్తితో తమ తమ విధులను చెల్లించుటకు అల్లాహ్ తఆలా అనుగ్రహించుగాక! చేరుకున్న లేదా ప్రయాణంలో ఉన్న అతిథులందరికి అల్లాహ్ తఆలా రక్షణ కల్పించుగాక! ఆమీన్

ఖుత్బా చివరలో హుజూరె అన్వర్ ముగ్గురు మృతుల సద్గుణాలను ప్రస్తావిస్తు వారి పరోక్ష అంత్యక్రియ ప్రార్థన చదివింతునని ప్రకటించిరి.

(1) శ్రీమతి సలీమా బానూ గారు భార్య హమీద్ కౌసర్ నాజిర్ దావతె ఇలల్లాహ్ ఉత్తర భారత్. ఆమె వసియ్యత్ చేసి ఉండిరి. చాలా అతిథి మర్యాదలు చేసేవారు, సాదా స్వభావికురాలు, దుఆలు చేసేవారు, అదనపు నమాజులు చదివేవారు, ఉన్నదానిలో సరిదిద్దుకునే మహిళ. సదర్ లజ్న ముంబైగా సేవలందించు అనుగ్రహం ఆమెకు లభించినది. మృతురాలి భర్త కబాబీర్‌లో ముబల్లిఘ్‌గా ఉన్నప్పుడు అక్కడ చాలా త్వరగా మాట్లాడే అరబి భాష నేర్చుకున్నారు. తద్వారా మహిళల శిక్షణ, సంస్కరణలో చురుకుగా పాల్గొన్నారు. సుదీర్ఘ కాలం వరకు సదర్ లజ్న ఇమాఇల్లాహ్ కబాబీర్‌గా సేవలందించు అనుగ్రహం మృతురాలికి లభించినది. అక్కడ ఇజ్తిమా (సమావేశం) పరంపరను మొదలు పెట్టిరి.

హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ రాబె (రహ్మ) లజ్నా ఇమాఇల్లాహ్ కబాబీర్ ఇజ్తిమా సందర్భంగా వారిని పొగుడుతు ఇట్లనిరి. లజ్నా ఇమాఇల్లాహ్ కబాబీర్‌లో అందరు అరబ్ మహిళలే ఉన్నారు. కాని వారిలో ఒక్కరు మాత్రమే కాశ్మీర్ భారత్ నుండి వచ్చిన మహిళ ఉన్నారు. కాని ఆమె కూడ ఇప్పుడు పూర్తిగా అరబ్బుల వలె మారిపోయారు. అందరితో కలిసి మెలిసి వారికి శిక్షణ అందించారు.

ఆమెకు గుర్తుగా ఒక కుమార్తె ఇద్దరు కుమారులున్నారు. ఒక కుమారుడు అతాఉల్ మజీద్ ముబష్షిర్ కౌసర్ ఎమ్.టి.ఏ. అల్ అరబియ్యలో సేవలందిస్తున్నారు. కుమార్తె అయిన బుష్రా కౌసర్ గారు డాక్టర్ ఐమన్ ఔదె గారి భార్య. లజ్నా ఇమాఇల్లాహ్ హాలేండ్‌లో జాతీయ ప్రజా సేవ కార్యదర్శిగా సేవలందిస్తున్నారు. చిన్న కుమారుడు షరీఫ్ కౌసర్ మురబ్బి సిల్సిల ఖాదియాన్, ఖుద్దాముల్ అహ్మదియ్య ఉపాధ్యక్షులుగా మరియు సమ్ఈ వ బస్రీ విభాగ అడీష్నల్ ఇంచార్జిగా ఉన్నారు. అల్లాహ్ తఆలా మృతురాలిని క్షమించి, కరుణించుగాక, వారి సత్కార్యములను సంతానంలో కొనసాగించుగాక!

(2) గౌ॥ నూరుల్ హఖ్ మజ్‌హర్ గారు ఆఫ్ లాహోర్. మృతుడు వసియ్యత్ చేసి ఉండెను. చాలా సహనశీలురు, ధైర్యవంతులు, తహజ్జుద్ సలిపేవారు, ఐదు పూటల నమాజ్‌లను తప్పక చదివేవారు, పవిత్ర ఖుర్‌ఆన్ పఠనంను చాలా ఇష్టపడేవారు, దాతృత మనస్కులు, అందరి మన్ననలు పొందినవారు. మృతుని కుమారుడు రాఘిబ్ జియాఉల్ హఖ్, కుమార్తె అమతుల్ మతీన్ గారు ప్రచార మైదానంలో సేవలందిస్తున్నందున తండ్రి అంత్యక్రియ ప్రార్థనలో పాల్గొనలేక పోయారు.

(3) శ్రీమతి అమతుల్ హఫీజ్ నిగ్‌హత్ భార్య కీ॥ శే॥ ముహమ్మద్ షఫీ ఆఫ్ రబ్వా. మృతురాలు నమాజ్, ఉపవాసాలను క్రమం తప్పకుండా పాటించేవారు, దుఆలు చేసేవారు, ఖిలాఫత్ పట్ల వీరాభిమానం కలిగి ఉండిరి, ప్రచారం పట్ల ఆసక్తురాలు, పేదలు, రోగులకు సహాయం చేసేవారు, ఉత్తమ సద్గుణాలు కలిగి ఉండిరి.

హుజూరె అన్వర్ మృతులందరి క్షమాపణ, స్థాయి అంతస్తులు పెరుగుటకు దుఆ చేసిరి.

اَلْحَمْدُ لِلّٰهِ نَحْمَدُهٗ وَنَسْتَعِيْنُهٗ وَنَسْتَغْفِرُهٗ وَنُؤْمِنُ بِهٖ وَنَتَوَكَّلُ عَلَيْهِ - وَنَعُوْذُ بِاللّٰهِ مِنْ شُرُوْرِ اَنْفُسِنَا وَمِنْ سَيِّئَاتِ
اَعْمَالِنَا - مَنْ يَّهْدِهِ اللّٰهُ فَلَا مُضِلَّ لَهٗ وَمَنْ يُّضْلِلْهُ فَلَا هَادِيَ لَهٗ - وَنَشْهَدُ اَنْ لَّآ اِلٰهَ اِلَّا اللّٰهُ وَنَشْهَدُ اَنَّ مُحَمَّدًا عَبْدُهٗ
وَرَسُوْلُهٗ - عِبَادَ اللّٰهِ رَحِمَكُمُ اللّٰهُ! اِنَّ اللّٰهَ يَاْمُرُ بِالْعَدْلِ وَالْاِحْسَانِ وَاِيْتَآءِ ذِی الْقُرْبٰی وَيَنْهٰی عَنِ الْفَحْشَآءِ وَالْمُنْكَرِ
وَالْبَغْيِ - يَعِظُكُمْ لَعَلَّكُمْ تَذَكَّرُوْنَ - اُذْكُرُوا اللّٰهَ يَذْكُرْكُمْ وَادْعُوْهُ يَسْتَجِبْ لَكُمْ وَلَذِكْرُ اللّٰهِ اَكْبَرُ -

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Incharge Telugu Desk)*